# ప్రజాజ్యోతి
## ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

గురువారం | 17 | జూలై | 2025 | పేజీలు: 6





సంస్కృతి సాంప్రదాయాలు కాపాడుకుంటూ

# ఉన్నత స్థానాలకు ఎదగాలి

- సామరస్యం తో పరిష్కరించ బడని సమస్య అంటూ ఉండదు
- రాయిసెంటర్ల పనితీరు భేష్
- ఆదివాసీలకు చదువు ఎంతో ముఖ్యమైనది
- గంజాయి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి
- ప్రమాదాల నివారణకు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్
- ఇంద్రవెల్లి మండలం గిన్నెర గ్రామంలో రాయిసెంటర్ సమావేశం
- తీర్మానాలు, విధివిధానాలపై క్షుణ్ణంగా పరిశీలన

**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 16 (ప్రజాజ్యోతి ):** ఆదివాసి గిరిజనులు వారి సం స్కృతి సాంప్రదాయాలను కా పాడుకుంటూ ఉన్నత స్థానాల కు ఎదగాలని, గ్రామాలలో గం జాయి నిర్మూలనకు ప్రతి ఒక్క రూ కృషి చేయాలని, ఆదివాసి గిరిజనులకు చదువు ఎంతో ముఖ్యమైనదని ప్రతి ఒక్కరూ చదువుకొని ఉన్నతంగా ఎద గాలని అదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహజాన్ ఆకాంక్షించా రు. ప్రమాదాల నివారణకు రో డ్డు భద్రత నియమాలు తప్ప కుండా పాటించాలని ఆయన సూచించారు. బుధవారం సా యంత్రం ఆదిలాబాద్ జిల్లా ఇం ద్రవెల్లి మండలం గిన్నెర గ్రామం లో జరిగిన రాయి సెంటర్ స మావేశంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ పాల్గొని గిరి జనులను ఆదివాసులను ఉద్దే శించి పలు సూచనలు చేశారు. మొదటగా ఆదివాసి సంస్కృతి సాంప్రదాయాలు, డప్పు వా యిద్యాలు నడుమ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ కి, ఉట్నూరు ఏఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్ కు ఘనంగా స్వాగతం పలికారు. తదుపరి ఆదివాసి రాయి సెంటర్ అధికారులు, రా యి సెంటర్ సభ్యులు పాల్గొని ప్రజలకు ఉండే సామూహికం గా కలిగే సమస్యలపై

మిగతా 2లో..



ప్రధానమంత్రి జన్ మన్ ద్వారా ...

# గిరిజనుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

6

కేంద్ర రోడ్డు రవాణా రహదారులు కార్పొరేట్ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి హర్ష మల్హోత్ర




# కార్మికుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

సంస్థ ఛైర్మన్, మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్

**రామకృష్ణాపూర్, జూలై 16 (ప్రజాజ్యోతి ):** సింగరేణి భవన్,సింగరేణి ప్రధాన కార్యాలయం నుండి బుధవారం సింగరేణి అన్ని ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంస్థ ఛైర్మన్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్, ఐఆర్ఎస్ డైరక్టర్(పా) గౌతమ్ పొట్రు, ఐఏఎస్ సంస్థ కార్మికులకు సంబంధించిన అంశాలపై సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భముగా సి అండ్ ఎండి ఎన్.బలరామ్, డైరక్టర్(పా)గౌతమ్ పొట్రు, ఐఏఎస్

మిగతా 2లో..

# పదవీ విరమణ పొందిన హెూం గార్డుకు సన్మానం

పూలమాల శాలువాతో సత్కరించి బహుమతి ప్రధానం చేసి సాగనంపిన జిల్లా ఎస్పీ



5

## కార్మికుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి)...

పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులతో కార్మికులకు సంబంధించిన సమస్యలను జాప్యం చేయకుండా సత్వరమే పరిష్కరించాలని, త్వరితగతిన పూర్తి చేయాలని విధులకు గైర్హాజరు అయ్యే కార్మికులు సక్రమంగా విధులకు హాజరయ్యేలా కౌన్సిలింగ్ నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం డైరక్టర్(పా) గౌతమ్ పొట్రు, ఐఏఎస్ 11 ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ అధిపతులతో ఏరియాల వారీగా విధులకు గైర్హాజరు అవుతున్న ఉద్యోగులకు తీసుకునే క్రమశిక్షణా చర్యలపై, కారుణ్య నియామకాల ద్వారా నియామకమైన మహిళా ఉద్యోగులకు నిర్దిష్టమైన పనులను కేటాయించే విషయం పై, పదవీ విరమణ పొందే ఉద్యోగుల సిఎంపిఎఫ్, పెన్షన్ క్లెయిమ్, గ్రాట్యుటీ, సిపిఆర్ఎంఎస్ మెడికల్ కార్డులు, కారుణ్య నియామకాలు ఏరియాల వారీగా గల క్వార్టర్స్ వివరాల వంటి అంశాలపై సమీక్షించారు. అలాగే కార్మికుల సంక్షేమనికి సంబంధించి ఎటువంటి ఫైల్స్ పెండింగ్ లో ఉంచకుండా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. కార్మిక సంక్షేమం విషయంలో ఎటువంటి నిర్లక్షం వహించకూడదని చెప్పారు. ఈ సమీక్షా సమావేశం లో సింగరేణి భవన్ నుండి ఛైర్మన్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్, ఐఆర్ఎస్, సింగరేణి ప్రధాన కార్యలయం డైరక్టర్(పా) గౌతమ్ పొట్రు, ఐఏఎస్ తో పాటు జిఎం (సి డి ఎన్) అండ్ ఈ డి (కోల్ మూవ్మెంట్) ఎస్ డి ఎం. సుభాని, జిఎం (పర్సనల్) ఇర్ పిఎం కవితా నాయుడు, జిఎం(పర్సనల్) ఆర్సి బెనెడిట్ట్ నికోలస్, జిఎం(పర్సనల్) వెల్ఫేర్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్, జిఎం(పర్సనల్) ఈఈ సెల్ ఏజేఎం మురళీధర రావు, ఏజిఎం(పర్సనల్) జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం(పర్సనల్) లు కే.అజయ్ కుమార్, కేసా నారాయణ రావు 11 ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ అధిపతులు,సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పలు గ్రామాల పాఠశాలలను తనిఖీ చేసిన ఎంఈఓ సంధ్యారాణి



**ఖానాపూర్, జూలై 16 (ప్రజాజ్యోతి ):** ఖానాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో గల ప్రభుత్వ పాఠశాలను మండల విద్యా అధికారిని సంధ్యారాణి బుధవారం పర్యటించి తనిఖీ చేశారు సత్తనపల్లి తర్లపాడు పాత ఎల్లాపూర్ పోచంపల్లి గ్రామాల్లో గల పాఠ శాలలో తనిఖీ చేసి వివిధ రికార్డులను పరిశీ లించి విద్యార్థుల హాజరు శాతంతో పాటు ఉపాధ్యాయుల ఉపస్థితిని సమీక్షించారు పాఠశాలలో ఉపాధ్యాయులు విధులు సక్రమ నిర్వహణతో పాటు పాఠశాలలో విద్యార్థులకు విద్యా తో పాటు పారిశుభ్రతను చాటి చెప్పాలని అన్నారు వర్షాకాలం అయినందున చెత్తాచెదారాల వల్ల అపరిశుభ్రత ఏర్పడి విద్యార్థులు సైతం అనారోగ్యం పాలు అయ్యే అవకాశాలు ఉన్నాయని ఆయా పాఠశాల గ్రామాల పరిధిలోని ఆరోగ్య కార్యకర్తలు ఆశ వర్కర్లకు ఏఎన్ఎం లకు తెలిపి ప్రథమ చికిత్స అందించాలన్నారు.

## పురుగుల మందు సేవించి ఒకరు మృతి

**వాంకిడి, జూలై 16 (ప్రజాజ్యోతి ):** వాంకిడి మండలం ఎనోలీ గ్రామానికి చెందిన సోయం మారు (36) గ్రామ శివారులోని పత్తి చేనులో వేప చెట్టు ఊరు వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు వాంకిడి ఎస్సై ప్రశాంత్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం సోయం మారుకు గత 15 సంవత్సరాల క్రితం వివాహం కాగా ఆయనకు ఇద్దరు కుమారులు ఒక కూతురు ఉన్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో మారు తాగుడుకు బానిసై రోజు ఇంట్లో గొడవ పడుతుండే వాడని తెలిపారు. మంగళవారం ఉదయం మారు భార్యకు ఆరోగ్యం బాగాలేక చిన్న కుమారుని వెంటబెట్టుకుని ఆసుపత్రికి వెళ్లి వచ్చేసరికి మారు పెద్ద కొడుకుతో గొడవ పడుతూ కనిపించాడు. దీంతో మారు భార్య కొడుకుతో ఎందుకు గొడవ పడుతున్నావు అని ప్రశ్నిస్తూ తాగొచ్చావని మందలించడంతో ఇంట్లో నుంచి వెళ్లిన మారు బుధవారం ఉదయం గ్రామ శివారులో వేప చెట్టుకు ఉరేసుకుని మృతి చెందినట్లు తెలిపారు. మారు భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



## ఓపెన్ కాస్ట్ భూ బాధితులకు న్యాయం చేయాలి

**ఎకరాకు 60 లక్షల నష్టపరిహారం కుటుంబంలో ఒకరికి శాశ్వత ఉద్యోగం ఇవ్వాలి**

**కేంద్ర కార్పొరేట్ వ్యవహారాల రోడ్డు రవాణా హైవేల శాఖ సహాయ మంత్రి హర్ష మల్హోత్రకి వినతి**



**కొమరం భీమ్ జిల్లా ప్రతినిధి, జూలై 16 (ప్రజాజ్యోతి ):** కొమరం భీం జిల్లా కేంద్రంలోని రెబ్బెన మండలం సోనాపూర్ గ్రామ భూ బాధితలు జిల్లా పర్యటనలోగల కేంద్ర కార్పొరేట్ వ్యవహారాల రోడ్డు రవాణా హైవేల శాఖ సహాయ మంత్రి శ్రీ హర్ష మల్హోత్ర కొమరం భీమ్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే ని కలిసిన భూ బాధితులు కైదిగూడ ఓపెన్ కాస్ట్ వెళ్లేటప్పుడు సోనాపూర్ గ్రామం వద్ద ఆగి గిరిజన రైతులతో మాట్లాడి వారి సమస్యను అడిగి తెలుసుకున్న కేంద్ర సహాయ మంత్రి గోలేటి ఓపెన్ కాస్ట్ లో భూములు ఇండ్లు కోల్పోతున్న రైతులు న్యాయం చేయాలని ఓపెన్ కాస్ట్ భూములకు సింగరేణి యజమాన్యం ఎకరాకు 60 లక్షల రూపాయల నష్టపరిహారంతో పాటు శాశ్వత ఉద్యోగం ఇవ్వాలని సింగరేణి యాజమాన్యం ఓపెన్ కాస్ట్ పేరుతో భూమి తీసుకుం టున్న రైతులకు ఎకరాకు భూభారతి ప్రకారం మార్కెట్లో ఎకరాకు 20 లక్షల కంటే ఎక్కడా తక్కువ లేదని గోలేటిలో రిజిస్ట్రేషన్ వెలివేషన్ విలువ మినిమం 20 లక్షల వరకు ఉందని సింగరేణి యాజమాన్యం రెండు రెట్లు అనగా 60 లక్షలు చెల్లించాల్సి ఉన్నప్పటికీ తక్కువ రెండు లక్షల 25 వేలుగా భూమి విలువ చూపించి రేటు కట్టి మేము అదనంగా రెండు రెట్లు కట్టి 7,56,000 లు అధికంగా ఇస్తున్నమని చెప్పి అవార్డు ప్రకటించి రైతులను మోసం చేశారు బయట మార్కెట్లో ఒక గుంట భూమి ఎకరానికి 20 లక్షలు ఉంది సింగరేణి రైతులకు ఎకరాకు 7.56 లక్షలు ప్రకటించి రైతులను త్రివర్ణష్టానికి గురిచేసి మోసం చేస్తున్నారని సింగరేణి యజమాన్యం మార్కెట్ విలువ 20 లక్షలు ఉన్నందున నష్టపరిహారం రెండు రెట్లు చొప్పున ఎకరాకు 60 లక్షలు ఇచ్చి కుటుం బంలో ఒకరికి సింగరేణిలో శాశ్వత ఉద్యోగం ఇవ్వాలని మంత్రిని కోరారు లేనిపక్షంలో సింగరేణికి భూములు ఇచ్చే ప్రసక్తే లేదని రైతులు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కేసరి ఆంజనేయులు గౌడ్ సోనాపూర్ గ్రామ పటేల్ కొముురం దొందె రావు భీమ్ పటేల్ ధర్మ భగవంతరావు అరిగెల మధుకర్ గౌడ్ అసెంబ్లీ కన్వీనర్ సొల్లు లక్ష్మి రాష్ట్ర సభ్యురాలుపై కృష్ణకుమారి మండల అధ్యక్షులు రాంబాబు రామగిరి సతీష్ తదితరులు పాల్గొన్నారు

## ఇచ్చోడ మండల మాజీ అధ్యక్షుడు డుక్రే సు భాష్ మృతి

**ఇచ్చోడ రూరల్, జూలై 16 (ప్రజాజ్యోతి ):** ఇచ్చోడ మండల మొట్ట మొద టి మాజీ మండల అధ్యక్షుడు డుక్రె సుభాష్ పాటిల్ (70) మృతి చెందారు. సుభాష్ పా టిల్ గత కొంతకాలం నుంచి అ నారోగ్యంతో బాధ పడుతున్నాడు. అనా రోగ్యంతో తీవ్ర అస్వస్థకు గురైన సుభాష్ పా టీల్ ను గత కొన్ని రోజుల క్రి తం ఆదిలాబాద్ రిమ్స్ ఆసుప త్రికి తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం సాయంత్రం ఆయన తుదిశ్వాస విడిచారు. మృత దేహాన్ని ఆ యన స్వగ్రామమైన ఇచ్చోడ మండలం ధరంపురిలో ఇంటి వద్ద అభి మానులు, కార్యకర్తల కడచూపు కొరకు ఉంచా రు. సుభాష్ పాటిల్ తెలుగుదేశం పార్టీ ఆవిర్భా వంలో నందమూరి తారక రామారావు (ఎన్టి ఆర్) సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.



అనంతరం జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇచ్చోడ మండల అధ్యక్షుడిగా గెలుపొందారు. తెలుగు దేశం ప్రభుత్వ హాయంలో ఇచ్చోడ మం డలం మొట్ట మొదటి అధ్యక్షుడిగా పనిచేశారు. తెలు గుదేశం పార్టీ నుంచి ప్రత్య క్ష ఎన్నికల్లో ఆయన ఇచ్చోడ మండల అధ్యక్షుడిగా గెలు పొందారు. అనంతరం కెసిఆర్ నాయకత్వంలో ఏర్పడిన టి ఆర్ఎస్ పార్టీలో చేరి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొన్నారు. టిఆర్ఎస్ పార్టీలో ఆ యన సీనియర్ నాయకుడిగా, పలు పదవులలో కూడా కొన సాగారు. సీనియర్ నాయకు డు, మాజీ మండల అధ్యక్షుడు సుభాష్ పాటిల్ మృతి పట్ల ధరంపురి గ్రామంలో విషాదఛా యలు అలుము కున్నాయి. సు భాష్ పాటిల్‌కు ఇద్దరు కుమా రులు ఒక కుమార్తె ఉన్నారు. సుభాష్ పాటిల్ మృతి పట్ల పలువురు వివిధ పార్టీల నా యకులు, ప్రజాప్రతినిధులు, తీ వ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. సుభాష్ పాటిల్ మృతి పట్ల వి చారణ వ్యక్తం చేస్తూ సంతాపం వ్యక్తం చేశారు.

## సంస్కృతి సాంప్రదాయాలు కాపాడుకుంటూ ఉన్నత స్థానాలకు ఎదగాలి

(మొదటి పేజీ తరువాయి)...

చర్చిం చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఒక్క ఆదివాసి అభివృద్ధి చెందాలం టే చదువు చాలా ముఖ్యమైన దని యువతకు, పిల్లలకు చ దువుపై ఉన్న ప్రాముఖ్యతను తెలియజేసి చదువుకునేందు కు ప్రోత్సహించాలని సూచిం చారు.ఆదివాసి సంస్కృతిని కాపాడుకుంటూ భావితరాలకు తమ సంస్కృతి ని తెలియజే యాలని సూచించారు. ప్రస్తుత సమాజంలో వేలిముద్రలను ఉపయోగించి ఏటీఎంల ద్వారా జరిగే మోసాల పట్ల అప్రమత్తం గా ఉండాలని సూచించారు. గంజాయి జిల్లాలో పండించ కుండా ప్రతి ఒక్కరూ కృషి చే యాలని గంజాయి జీవితాల ను నాశనం చేస్తుందని, గంజా యి వల్ల ప్రభుత్వ పథకాలు లభించవని తెలిపారు. ప్రమా దాల నివారణలో ప్రత్యేకంగా మద్యం సేవించి వాహనాలు నడపకుండా ఉండాలని సూ చించారు, ద్విచక్ర వాహనాల ను నడిపే సమయంలో హెల్మె ట్ లను కచ్చితంగా ధరించాల ని సూచించారు. మద్యం ప్రాణ హాని కలిగిస్తుందని, అనారోగ్య బారిన పడేలా చేస్తుందని దాని కి అనుగుణంగా చెడు అలవా ట్లకు దూరంగా ఉండాలని సూ చించారు. ముఖ్యంగా మహిళ లు ప్రజలు ఎలాంటి అనారోగ్య సమస్యలు ఉన్న వైద్యులను సంప్రదించాలని, ప్రభుత్వం ద్వారా అందించబడే వైద్యం తీ సుకోవాలని సూచించారు ఎలాంటి బాబాలను, తాయ త్తులను, మంత్రగాల్లను నమ్మ కుండా ఉండాలని సూచించా రు. ముఖ్యంగా చిన్నారుల ప ట్ల, వారి వివాహాల పట్ల శ్రద్ధ వ



హించాలని, మైనర్లకు వివాహ సంబంధాలు వచ్చిన మధ్యవ ర్తులు వివాహం చేయాలని ప్రో త్సహించిన జిల్లా పోలీసు యంత్రాంగాన్ని సంప్రదించాల ని సూచించారు. ఎలాంటి స మస్యలున్న ఆదిలాబాద్ జిల్లా పోలీస్ యంత్రాంగం ఎల్లవేళ లా అందుబాటులో ఉంటూ పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని హామీ ఇచ్చారు. అక్రమ విషయాలపై, అసాంఘి క కార్యకలాపాలపై సమాచా రం అందించేవారు స్వయంగా తన ద్వారా నిర్వహించబడే 8712659973 నెంబర్ కి వా ట్సాప్ ద్వారా సమాచారం అం దించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఎ ఎ స్పి కాజల్ సింగ్ ఐపీఎస్, ఉ ట్నూర్ సీఐ ఏం ప్రభాకర్, ఇం ద్రవెల్లి ఎస్ఐ సాయన్న సిబ్బం ది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు రంగినేని శ్రీనివాస్ అరెస్ట్

- నకిలీ ప్రభుత్వ ఉత్తర్వులు, న కిలీ చలాన్లు సృష్టించి ప్రభుత్వ యంత్రాంగాన్ని మోసం చేసిన నిందితులు
- నకిలీ పత్రాల సృష్టిలో 4 గురిపై కేసు, ఇద్దరి అరెస్ట్, రిమాండ్
- ఫోర్జరీ, నకిలీ పత్రాలు సృష్టించి రోడ్డు ను కబ్జా చేసిన నిందితు డు రంగి నేని శ్రీనివాస రావు, వారి కుటుంబ సభ్యులు
- మున్సిపాలిటీ ద్వారా ప్రభుత్వ రోడ్డుకు హౌస్ నెంబర్ తీసుకొ ని కబ్జా
- ఆది లాబాద్ డిఎస్పీ జీవన్ రెడ్డి





**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 16 (ప్రజాజ్యోతి ):** తెలంగాణ జాగృతి జిల్లా అ ధ్యక్షుడు రంగినేని శ్రీనివాస్ ను పోలీసులు అరెస్టు చేశారు. నకిలీ ప్రభుత్వ ఉత్తర్వులు, నకిలీ చాలాన్లు సృష్టించి ప్రభుత్వ యంత్రాంగాన్ని మోసం చేశా ర ని, నకిలీపత్రాల సృష్టిలో నలు గురిపై కేసు నమోదు చేసి ఇద్ద రిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు త రలించినట్లు అదిలాబాద్ డి ఎస్పి ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. ఫోర్జరీ నకిలీ పత్రాలు సృష్టించి రోడ్డును కబ్జా చేసిన రంగినేని శ్రీనివాసరావు, వారి కుటుంబ సభ్యులు ఈ అరెస్ట్ అయిన వారిలో ఉన్నారని ఆ యన పేర్కొన్నారు మునిసిపాలిటీ ద్వారా ప్రభు త్వ రోడ్డుకు హౌస్ నంబర్ తీసుకొని కబ్జా చేశారని తహసి ల్దార్ ఇచ్చిన రెగ్యులగేషన్ ఉత్తర్వులు కూడా నకిలీవి సృష్టించారని ఆయన పేర్కొన్నారు. డబ్బులు కట్టకు న్నా కట్టినట్టు నకిలీ చాలాన్ సృష్టించారని ఆదిలాబాద్ ఒక టవ పట్టణ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి విచారణ చేపట్టడం జరిగి ందని డిఎస్పి వివరించారు. ఈ కేసులో రంగినేని శ్రీనివాస రావు అరెస్టు కాగా రంగినేని సూర్య ప్రకాష్ రావును జలగం శ్వేతను అరెస్టు చేయాల్సి ఉందని, ఇందులో మరో నిందితుడు జలగం అ మూల్ ను కూడా అరెస్టు చేసి నట్లు తెలిపారు. ఆదిలాబాద్ లోని శాంతినగర్, కు చెందిన ఫిర్యాదుదారు కౌటి వార్ సుశీల్ (63) తాను ఎదు ర్కొంటున్న ఆస్తి సంబంధిత మోసాలపై ఫిర్యాదు దాఖలు చేశారు.ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం రంగినేని సూ ర్యప్రకాశ్ అనే వ్యక్తి తన కుమా రుడు రంగినేని శ్రీనివాస్, కుమార్తె రంగినేని స్వేత, అల్లుడు అముల్ జలగంతో కలిసి ప్ర భుత్వ రోడ్డును అక్రమంగా ఆక్ర మించి కబ్జా చేసిన ఘటనలో నలుగురిపై కేసు నమోదు చే యడం జరిగిందని తెలిపారు. అముల్ జలగం తప్పుడు విధంగా ద్వారా రోడ్డును కబ్జాచేసి, మున్సిపాలిటీ ద్వారా అసె స్మెంట్ తీసుకొని,డోర్ నెం. 1-1- 54/5/1/ సీ/1 శాంతి నగర్ లోని ఓపెన్ ప్లాట్‌ను సంపాదించి, దానికి పన్నులు చెల్లించి నట్టుగా 24.03.2016, 24.05.2017 తేదీలలో రసీదులు చూపిస్తూ చెల్లింపుల ఆధా రంగా దాన్ని తన భార్య రంగినేని స్వేతకు 01.04. 2016న గిఫ్ట్ డీడ్ (2487/2016) నమోదు చేశారు. దీనిని రంగినేని సూర్య ప్రకాశ్, ఎన్.బీ. శ్రీకాంత్అటెస్టు చేశారు. ఈ ఆధారంగా మున్సి పల్ కౌన్సిల్ వారు ఆ స్థలాన్ని రంగినేని స్వేత పేరు మీద మ్యూటేషన్ చేసి ఆదిలాబాద్ అర్బన్ రెవెన్యూ కార్యాలయం లో దానిని దాదాపు 22,900/- రూపాయలను చాలన్ చెల్లిం చినట్లు నకిలీ చాలన్ పత్రాలు సృష్టించి, తహసీల్దార్ ఇచ్చిన ట్లు గా 10.11.2017న పట్టా (నెం. %జ%/1246/104) ఇచ్చిన ట్లు నకిలీ క్రమబద్ధీకరణ ఉత్త ర్వులను సృష్టించినట్లు తెలిపా రు. ఇది ప్రభుత్వ రోడ్డుకు చెం దినదిగా పేర్కొంటూ, తమ ప రిశ్రమకు సమీపంగా ఉన్న ఈ రోడ్డును ఆక్రమిం చటం వలన తాము, అలాగే ప్రజలు తీవ్ర అ సౌకర్యానికి గురవుతున్నామని ఫిర్యాదుదారు పేర్కొన్నారు. రంగినేని శ్రీనివాస్, వారి కుటుంబ సభ్యులు కావాలనే రోడ్డును కబ్జా చేసి నకిలీ చలా న్ లను సృష్టించి మున్సిపాలి టీ ద్వారా అక్రమంగా హౌస్ నెంబర్, నకిలీ క్రమబద్ధీకరణ ఉత్తరువులను సృష్టించినట్లు తీసుకొని కుటుంబ సభ్యులపై రిజిస్ట్రేషన్లు చేయించుకోవడం జరిగిందన్నారు. ఎలాంటి చాలన్ రుసుములు చెల్లించ లేదు, చాలన్ నెంబర్ నకిలిదే, రెవెన్యూ అధికారులు క్రమ బ ద్ధీకరణ ఉత్తర్వులు నకిలీవి అ ని తేలింది. రెవెన్యూ అధికారు లు నకిలీవి అని నిర్ధారిం చారు. అంతిమంగా, రంగినేని సూర్య ప్రకాశ్, రంగినేని శ్రీనివాస్, రంగినేని స్వేత, అముల్ జలగం కలసి పకడ్బందీగా పథకం వేసు కుని నకిలీ పత్రాలు సృష్టించి ప్రజా రోడ్డును ఆక్రమించేందుకు కుట్ర పన్నారని పేర్కొం టూ చర్యలు తీసుకోవాలని ఫిర్యా దుదారు కోరడ ంతో విచారణ జరిపి నలుగురిపై కేసు నమోదు చేసి ఇద్దరిని బుధవారం అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించగా 14 రోజుల జ్యూడిషి యల్ కస్టడీ విధించినట్లు తెలిపారు. ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి తెలిపారు. ఈ కేసు దర్యాప్తులో కీలకపాత్ర పోషించిన ఆదిలాబాద్ ఒకటవ పట్టణ సీఐ బి సునీల్ కుమార్, రూరల్ సీఐ కె ఫణిదర్ ఈ విలే కరుల సమావేశంలో పాల్గొన్నారు.

# యదేశ్చగా అక్రమ ఇసుక రవాణా..

**చెన్నూరు, జూలై 16 (ప్రజాజ్యోతి ):** మంత్రి ఆదేశాలను లెక్కచేయకుండా పలువురు కాంగ్రెస్ నేతలే యదేశ్చగా అక్రమ ఇసుక రవాణా నిర్వహిస్తూ సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలు మండలంలో వినిపిస్తున్నాయి. ఇందిరమ్మ ఇళ్ల పేరు చెప్తూ గత కొద్ది రోజులుగా కిష్టంపేట గ్రామానికి చెందిన ఓ అధికారపార్టీ నేత కిష్టంపేట గ్రామ సమీపంలో గల సుద్దాల వాగు నుండి అక్రమంగా ఇసుక తాలిస్తున్నారు. విషయం తెలిసిన రెవెన్యూ అధికారులు మంగళవారం రోజున అక్రమంగా తరలిస్తున్న ఓ ఇసుక ట్రాక్టర్ ను పట్టుకొని మొదట ట్రాక్టరును చెన్నూరు పోలీసుల కష్టడీలో ఉంచుతామని పేర్కొని అనంతరం వదిలేయడం పలు అనుమానాలకు తావిస్తోంది. అధికారపార్టీ నాయకులు అధికారులను మభ్యపెడుతూ యదేశ్చగా ఇసుక అక్రమ రవాణా నిర్వహిస్తున్నారని, ఇప్పటికైనా మంత్రి దృష్టి సారించి సొంత పార్టీ నేతలు చేస్తున్న ఇసుక అక్రమ రవాణాకు



అడ్డుకట్ట వేయాలని స్థానికులు కోరుతున్నారు.

# టైగర్ కన్జర్వేషన్ రిజర్వ్ ఫారెస్ట్ ఏర్పాటునువిరమించుకోవాలి

***జి ఒ నెం:49 రద్దు చేయాలి***

***ప్రజాసంఘాల పోరాటవేదిక రాష్ట్ర కోకన్వీనర్ బందారు రవి కుమార్***




**ఆదిలాబాద్ బ్యూరో జులై 16, (ప్రజా జ్యోతి):** కుమ్రం భీం ఆసిఫాబాద్ టైగర్ కన్జర్వేషన్ రిజర్వ్ ఫారెస్ట్ ఏ ర్పాటును విరమిం చుకోవాల ని, జీవో 49 రద్దు చేయాలని, దీని వలన జీవో( 49 తో) ఆసి ఫాబాద్ జిల్లా లోని 339 గ్రా మాలకు మనుగడ లేకుండా పోతుందని వెంటనే దాన్ని ఉపసంహరించుకోవాలని ప్ర జా సంఘాల పోరాట వేదిక రా ష్ట్ర కో కన్వీనర్ బందారు రవి కుమార్ డిమాండ్ చేశారు. బు ధవారం ఉట్నూర్ లోని ఎచ్ కెజిఎన్ పంక్షన్ హాల్‌లో జరిగి న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడా రు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రాజ్యాంగంలో ఐదవ షెడ్యూల్ లో ఉన్నందున గ్రామసభలు నిర్వహించకుండా ప్రజాభిప్రా య సేకరణ తీసుకోకుండా, పీ సా చట్టం అమలు చేయకుం డా జీవో తీసుకురావడం రా జ్యాంగ విరుద్ధమని అన్నారు. అటవీ శాఖ ఇప్పటికే ఆదివాసీ గ్రామా లకు ఐటిడిఏ ద్వారా మంజూరైనా బోర్లు, త్రిఫెస్ క రెంట్, రహదా రులను గ్రామాలలో వేయనీయకుండా అడ్డుప డుతున్నారని అన్నారు. ప్రభు త్వం ద్వారా మంజూరు అయిన ఇందిరమ్మ ఇళ్లను సైతం కట్టకుండా అడ్డు పడుతున్నా రని అన్నారు. ఇప్పటికే క వ్వాల్ టైగర్ జోన్ పేరుతో ఆది వాసీల అభివృద్ధికి ఎన్నో ఆంక్షలు పెట్టి అభివృద్ధికి అడ్డుపడు తున్నారని మళ్ళీ జిఓ 49 టైగ ర్ కంజర్వేషన్ పేరుతో ఆదివా సీల మనుగడ ప్రశ్నార్థకం చేసే ప్రయత్నాలను కేంద్ర, రాష్ట్ర ప్ర భుత్వాలు మాను కోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల పోరాట వేదిక నాయకులు భూపాల్, ఉడతా రవీందర్, పైళ్ల ఆశ య్య దర్శనాల మల్లేష్, కుశన్న రాజన్న, పూసం సచిన్, ఎర్మ పున్నం, తొడసం శంబు, అన్న మొల్ల కిరణ్, బొజ్జ ఆశన్న, కో ట శ్రీనివాస్, అశోక్, ఆత్రం త నుష్ తదితరులు పాల్గొన్నారు.

# బెదిరింపుల కేసులో ఒకరి అరెస్టు, రిమాండ్

- ఆదిలాబాద్ ఒకటో పట్టణ సిఐ బి సునీల్ కుమార్
- ఆలస్యంగా వెలుగులోకి వచ్చి న ఫిర్యాదు
- గత సంవత్సరం ఎగ్జిబిషన్ సం దర్భంగా బెదిరింపులకు పాల్ప డిన నిందితుడు మానే శేఖర్
- రెండు లక్షలు డిమాండ్, 20 వే ల వసూలు



**ఆదిలాబాద్ బ్యూరో జూలై 16 (ప్రజాజ్యోతి ):** బెదిరింపుల కేసులో ఒకరిని అరెస్టు చేసి రిమాండ్ కు తర లించినట్లు ఆదిలాబాద్ ఒకటో పట్టణ సీఐ బి.సునీల్ కుమార్ తెలిపారు.విచారణలో రౌడీ షీ టర్ రోహిత్ షిండే మానే శేఖర్ తో హైకోర్టులో పిటిషన్ దాఖ లు చేసి బె దిరింపులకు పాల్ప డ్డాడు అని తేలిం దని తెలిపారు. బాధితుని ఫిర్యాదు మేరకు ఆదిలా బాద్ పట్టణంలో గత సంవత్సరం రామ్ లీలా మైదా నం లో ఏర్పాటుచేసిన ఎగ్జి బి షన్ మేనేజర్ మహ మ్మద్ అ బ్దుల్ వసీం బొక్కల గూడ ఫి ర్యాదు మేరకు ఆదిలాబాద్ వ న్ టౌన్‌లో నిందితుడు మానే శేఖర్ పై కేసు నమోదు అయిం దని ఆదిలాబాద్ ఒకటో పట్టణ సీఐ బి.సునీల్ కుమార్ తెలిపారు. బాధితుని ఫిర్యాదు మేరకు గత సంవత్సరం ఏర్పాటు చేసి న రామ్ లీలా మైదానంలో ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్న సమ యంలో నిందితుడు మానే శేఖర్ హైకోర్టులో ఫిర్యా దులు చేసి ఎగ్జిబిషన్ మూసివేస్తానని బెది రింపులకు పాల్పడి రూ 2 లక్ష లు ఇవ్వాలని, ఇవ్వని ఎడల చంపేస్తానని బెదిరించాడని, ఇన్ని రోజులు నింది తునికి భయపడి ఫిర్యాదులు చేయలేదని వివరిం చారు. బాధితుని వద్ద నుండి 20వేల రూపా యలను తీసుకొని మిగిలినవి ఎగ్జిబిషన్ తర్వాత ఇస్తానని చెప్పానని అన్నాడు. మానే శేఖర్ ను విచారించగా రౌడీ షీటర్ రోహి త్ షిండే అండదం డలతో బెది రింపులకు పాల్పడ్డానని తెలిపారని అన్నారు. రౌడీ షీటర్ రో హిత్ షిండేపై కూడా కేసునమోదు చేయ డం జరిగిందని తెలిపారు. బాధితుని ఫిర్యాదు మేరకు ఆదిలాబాద్ ఒకటో ప ట్టణ పోలీస్ స్టేషన్‌లో మానే శేఖర్ పై కేసు నమోదు చేసి బుధవారం రిమాండ్‌కు తరలించడం జరిగిం దని, 14 రోజుల జ్యూడిషల్ కస్టడీ కేటాయించడం జరిగిందని తెలిపారు. ఇ లాంటి బెదిరింపులకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేసి చట్టప్రకారం చర్యలు తీసు కోబడ తాయని హెచ్చరించారు. జిల్లా పోలీసు యంత్రాంగం ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు ఎలాంటి అ సౌకర్యం, బెదిరిం పులు, రౌడీ యిజం గూండాయిజం జరగకుండా పోలీస్ యంత్రాంగం తగు చర్యలను చేపడుతుందని హామీ ఇచ్చారు.

# బీసీలకు ఇచ్చిన మాట నిల బెట్టుకున్న ఘనత రేవంత్ రెడ్డిదే

## బేల మండలంలో సీఎం చిత్రప టానికి పాలాభిషేకం



**ఆదిలాబాద్ బ్యూరో జూలై 16 (ప్రజాజ్యోతి ):** గడిచిన ఎన్నో ఏళ్లుగా బీసీల కు సరైన రిజర్వేషన్ లేక కేవ లం ఎన్నికల్లో హామీలిస్తూ వారి ని ఓట్ల కోసమే గత ప్రభుత్వా లు వినియోగించుకుంటే ప్రస్తు త తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు బీసీలకు ఇచ్చిన మాట నిలబెట్టు కు న్నారని ఆదిలాబాద్ యువజ న కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షు డు సామ రూపేష్ రెడ్డి, బేల మండల అధ్యక్షుడు ఫైజుల్లా ఖాన్ లు అన్నారు.బీసీలకు 42% రిజర్వేషన్లు ప్రకటించిన సందర్భంగా బుధవారం ఆది లాబాద్ జిల్లా బేల మండల కేంద్రంలోని శివాజీ చౌక్ లో రా హుల్ గాంధీ,సీఎం రేవంత్ రెడ్డి తో పాటు బీసీ శాఖ మంత్రి పొ న్నం ప్రభాకర్, ఆదిలాబాద్ జి ల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృ ష్ణారావు, కంది శ్రీనివాస్ రెడ్డి ల చిత్రపటానికి బేల మండల బీ సీలు కాంగ్రెస్ పార్టీ నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు కలిసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సామ రూపేష్ రెడ్డి మాట్లాడుతూ గడచిన ప దేళ్లలో కెసిఆర్ ప్రభుత్వంలో బీ సీలకు తీరని అన్యాయం జరి గిందన్నారు.అటు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గత 11 ఏళ్లు గా అధికారంలో ఉంటున్నా ఇ ప్పటివరకు బీసీల రిజర్వేషన్ పై స్పందించలేదని ఆరోపించా రు. కానీ తెలంగాణ రాష్ట్ర ము ఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుకు న్నట్లుగానే తాము అధికారం లోకి వస్తే బీసీ రిజర్వేషన్ ప్రక టిస్తామని చెప్పిన మాటకు కట్టుబడి ఉన్నారని స్పష్టం చే శారు. రాబోయే ఎన్నికల్లో బీసీ లకు జనాభాకు అనుకూలంగా 42% రిజర్వేషన్ కల్పించిన సీ ఎం వచ్చే స్థానిక సంస్థల ఎన్ని కలలో దీనిని అమలు చేసేందు కు సిద్ధంగా ఉన్నారని తెలిపా రు.ఇప్పటికైనా ప్రతిపక్ష బిజెపి, బిఆర్ఎస్ నాయకులు వాస్త వాలు తెలుసుకొని,రాష్ట్ర ప్రభు త్వంపై విమర్శలు చేయడం మానుకొని బుద్ధి తెచ్చుకోవాల న్నారు. వాస్తవాలను గ్రహించి ప్రజలను తప్పుదోవ పట్టించ కుండా ముందుకు వెళ్లాలని హితువు పలికారు. ఈ కార్య క్రమంలో జైనథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విలాస్ పాటిల్,మాజీ జెడ్పిటి సి రాందాస్ నాక్లే, మాజీ మా ర్కెట్ చైర్మన్ వామన్ వాంఖడే, యువజన కాంగ్రెస్ మండల కిసాన్ సెల్ మండల అధ్యక్షు లు గాన్ శ్యామ్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోడే అవినాష్, జైనథ్ మా ర్కెట్ కమిటీ డైరెక్టర్ మడవి చంద్రకాంత్,మాజీ సర్పంచ్ లు సుధాం రెడ్డి, రూప్ రావు, కాం గ్రెస్ పార్టీ యువ నాయకుడు శంకర్ బొక్రె, కరీం, గులాబ్, ప్ర భాకర్ కృష్ణ రాందాస్,రమేష్ పటేల్, ఠాక్రే గంబీర్, కన్య రా జు, ఈశ్వర్, సోహన్ పాల్గొన్నారు.

# బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రజా ప్రభుత్వ ఘనత

**ఖానాపూర్ జూలై 16 (ప్రజా జ్యోతి )** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ క్యాబినెట్ నిర్ణయం చేయడం తెలంగాణ ప్రజా ప్రభుత్వం గనతేనని ఆదివాసి కాంగ్రెస్ పార్టీ నిర్మల్ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద నాయక్అన్నారు ఈ సందర్భంగా బుధవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ కుల జనన సామాజిక విప్లవానికి నాంది పలికే విధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ విప్లవాత్మక నిర్ణయం తీసుకున్నందన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం బీసీలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు గత పది ఏళ్లలో ఏ ఒక్కరికి రేషన్ కార్డు ఇచ్చిన పాపనా పోలేదని విమర్శించారు నేడు ఇంద్రమ్మ ప్రజా పాలనలో సీఎం



రేవంత్ రెడ్డి నూతన రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు రైతు రుణమాఫీ రైతు భరోసా మహాలక్ష్మి ఉచిత బస్సు జీరో బిల్లు కరెంటు ఆరోగ్యశ్రీ 10 లక్షల ఎన్నోసంక్షేమ పథకాలు మంజూరు చేయడం ఎంతో గర్వంగా ఉందన్నారు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించిన ప్రభుత్వానికి బీసీలంతా రుణపడి ఉండాలన్నారు బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగా లేనప్పటికీ ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ముందుకు వెళుతుందన్నారు పేదల సంక్షేమం కోసం సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మంత్రి పొన్నం ప్రభాకర్ ఖానాపూర్ నియోజకవర్గసహస ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ నిరంతరం కృషి చేస్తు న్నారని ఆదివాసి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గోవింద నాయక్ కొనియాడారు

# బిఆర్ఎస్ బాటులో కాంగ్రెస్





## ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి విలాస్

**ఆదిలాబాద్ బ్యూరో జూలై 16 (ప్రజాజ్యోతి ):** గత పదేళ్లుగా రాష్ట్రం లో అధికారంలో ఉండి కార్మికుల వ్య తిరేక విధానాలకు పాల్పడిన బిఆర్ ఎస్ బాటలోనే కాంగ్రెస్ ప్రభుత్వం నడుచు కుంటుంద ని ఏఐటీయూసీ రాష్ట్రకార్యదర్శి ఎస్.విలాస్ ఆరోపిం చారు. బుధవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్ర లోని భూక్తపూర్ జిల్లా కార్యాలయం లో ఏఐటీయూసీ అను బంధం తెలంగాణ మున్సి పల్ ఎంప్లాయిస్ యూని యన్ జిల్లా అధ్యక్షుడు మెరుగు చి రంజీవి అధ్యక్షతన విస్తృత స్థా యి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎస్. విలాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్ర దే వేందర్, డిప్యూటీ ప్రధాన కార్య దర్శి గజాంగుల రాజులు ము ఖ్యతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్. విలాస్ మా ట్లాడుతూ గత బిఆర్ ఎస్ ప్ర భుత్వం 10 సంవత్సరాలు పా లించి మున్సిపల్ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వకుండా కాలయాపన చేసి కార్మికులను మోసం చేసిందని ఆరోపించా రు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభు త్వం కూడా కార్మికుల పట్ల ఆ లా వ్యవరించకుండా మున్సిప ల్ కార్మికులకు ఎన్నికల్లో ఇచ్చి న హామీ సపరేట్ కార్పొరేషన్ వెంటనే ఏర్పాటు చేసి కార్మికు లకు కనీసం 26 వేతనాలు వెం టనే ప్రకటించాలని డిమాండ్ చేశారు.మున్సిపల్ కార్మికులకు వర్షాకాలం మొదలైందని, కా ర్మికులకు వెంటనే రేన్ కోట్లు, గం షూష్, కొబ్బరి నూనె, స బ్బులు, పల్లి పట్టిలతో సహా ఇతరాత్ర సామాగ్రిని వెంటనే కార్మికులకు అందించి పెండిం గు లో ఉన్న పిఎఫ్, ఈఎస్ ఐ వెంటనే కార్మికుల ఖాతాలో జ మ చేసి 11 గ్రూప్ లకు ఇవ్వా ల్సిన ఏరియర్స్ ను వెంటనే ఇ వ్వకుంటే పోరాటాలు తప్పవ ని రాష్ట్ర ప్రభుత్వాన్ని హేచ్చరిం చారు. ఈ కార్యక్రమం లో యూనియన్ జిల్లా ప్రధాన కా ర్యదర్శి మంతెన కాంతరావ్, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఎ. నారాయణ రెడ్డి, సహాయ కా ర్యదర్శులు సిహెచ్ లక్ష్మి, డి.అ శోక్, ఉపాధ్యక్షులు శ్రీను, చి న్నయ్య, యాదగిరి, కోశాధికా రులు ఎన్. శంకార్, ఉప్పరి సురేష్, తదితరులు పాల్గొన్నా రు.

# సిరికొండ ఎస్సై పూజని సన్మా నించిన బీఆర్ఎస్ నాయకులు

### శాంతిభద్రతలకు అన్ని పార్టీల నాయకులు సహకరించాలి



**సిరికొండ, జూలై 16 (ప్రజాజ్యోతి ):** సిరికొండ మండలంలో శాంతి భద్రతలకు అన్ని పార్టీల నా యకులు, ప్రజా ప్రతినిధులు, పోలీసులకు సహకరించాలని సిరికొండ నూతన ఎస్సైగా బా ధ్యతలు చేపట్టిన పూజ అన్నా రు. బుధవారం సిరికొండ మం డల బిఆర్ ఎస్ పార్టీ నాయకు లు నూతనంగా ఎస్సైగా బా ధ్యతలు స్వీకరించిన పూజను మర్యాద పూర్వకంగా కలసి శా లువాలతో ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సిరికొండ మండ లంలోని ఏ సమస్యలు ఉన్నా మహిళా ఎస్సై అనకుండా మీ సమస్యలు చెప్పు కోవచ్చని, శాంతి భద్రతలకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. ప్రజ లు నేరుగా పోలీసులకు మీ యొక్క సమస్యలు చెప్పుకునే అవకాశం ఉంది కాబట్టి ఏ స మయంలోనైనా ఫిర్యాదులు చేయవచ్చని అన్నారు. ద్విచక్ర వాహనాలు నడిపే వారు తప్ప నిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, వా హనం యొక్క పత్రాలు, హెల్మె ట్ ధరించి తప్పనిసరిగా నియ మ నిబంధనలు పాటించాలని సూచించారు. పోలీసులకు అ న్ని రకాలుగా తమ పార్టీసహక రిస్తుందని పార్టీ మండల నా యకులు మాజీ సర్పంచులు ఓ రుగంటి పెంటన్న, రోహిదాస్, సూర్యకాంత్, సూర్యకాంత్, వి జయ్ కుమార్ లు అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయ కు లు చందు, సునీల్, మల్లేష్, గ ణేష్, నర్సయ్య, అజ్గర్, లతీఫ్, లక్ష్మన్న, ఇక్బాల్, రాజు, లక్ష్మ ణ్, పాల్గొన్నారు.

# ఆదివాసి సంఘాల ఆధ్వర్యం లో 21న ఆదిలాబాద్ జిల్లా బంద్

### తుడుందెబ్బ పిలుపు

**ఆదిలాబాద్ బ్యూరో జూలై 16 (ప్రజాజ్యోతి ):** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బంద్ కు పిలుపు తుడుం దెబ్బ పిలుపు నిచ్చింది.జీవో నెంబర్ 49 రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివాసీ సంఘాలు ఈ బంద్ కు పిలుపునిచ్చారు. ఆ దివాసీలు తమ హక్కుల కో సం, ముఖ్యంగా జీవో నెంబర్ 49 రద్దు కోసం తమ నిరసన ను తెలియజేస్తున్నారు. ఉమ్మ డి ఆదిలాబాద్ జిల్లాలో ఉన్న ప్రజలందరూ కూడా వాణిజ్య, చిరు వ్యాపారస్తులు ప్రైవేట్, ప్రభుత్వ కార్యాల యాలు, ప్రై వేట్, ప్రభుత్వ పాఠశాలలు, ఉద్యోగ, ఉపాధ్యాయ, మేధా వి, యువజన, విద్యార్థి, మహి ళ, కార్మిక, కర్షక వర్గాల ప్రజలు బుద్ధి జీవులు ప్రజాస్వామిక వాదులు ప్రజా సంఘాల బా ధ్యులు రాజకీయ పార్టీల నా యకులు ఆదివాసి సంఘాల నాయకులు అందరూ కూడా ముందుగా సమాచారం అందించి జిల్లా మండల్ డివిజన్ గ్రామస్థాయి నుంచి స్వచ్ఛందం గా పూర్తిస్థాయిలో బందు పా టించి ఆదివాసులకు సహక రించాలని కోరారు.

# రాజ్ గోండ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడుగా సోయం బాపూ రావు

### 27 న ఆదిలాబాద్‌లో ప్రమాన స్వీకారం



**ఆదిలాబాద్ బ్యూరో జూలై 16 (ప్రజాజ్యోతి ):** రాజ్ గోండు సేవ సమితి తెలం గాణా రాష్ట్ర అధ్యక్షులు గా మాజీ పార్లమెంట్ సభ్యులు సోయం బాపూరావు నియమి తులయ్యారు. ఈ మేరకు ప్ర మాణ స్వీకరణ కార్యక్రమం 27 న ఆదిలాబాద్ ఎస్ టి యు భ వన్ లో ఆదిలాబాద్ జిల్లా లో ఉంటుందని తెలి పారు.కావున గొండ్వానా పంచాయతీ రాయి సెంటర్, సార్ మెడీలు సభ్యు లు, గ్రామ పటేల్, ప్రజలు అన్ని తెగల పెద్ద మనుషులు రావా లని ఆయన కోరారు.

# పదవీ విరమణ పొందిన హోంగార్డుకు సన్మానం

- పూలమాల శాలువాతో సత్కరించి బహుమతి ప్రధానం చేసి సాగనంపిన జిల్లా ఎస్పీ
- జిల్లా పోలీసు యంత్రాంగం ఎలాంటి సహాయ సహకారాలైనా అందిస్తుందని హామీ
- సంఘ విద్రోహశక్తుల సమాచారం రాబట్టడంలో పనిచేసిన హోంగార్డు జి విష్ణుకాంత్
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 16 (ప్రజాజ్యోతి ):** స్థానిక పోలీసు ముఖ్య కార్యా లయంలో బుధవారం ఉద యం హోంగార్డు జీ విష్ణుకాంత్ పదవీ విరమణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజ న్ ఐపీఎస్, హోంగార్డ్ కుటుంబ సభ్యుల సమక్షంలో హోంగార్డు చేసిన సేవలను కొనియాడి, శా లువా, పూలమాలతో సత్కరించి, బహుమతి ప్రధానం చే సి సాగనంపారు. హోంగార్డుల సేవలు పోలీసు యంత్రాంగం లో ముఖ్యమైనదని అన్ని విధు లలో సిబ్బందికి దాదాపు సరి సమానంగా విధులను నిర్వర్తి స్తుంటారని తెలిపారు. అందు లో భాగంగానే 1984లో ఉద్యోగంలోకి చేరిన హోంగార్డు జి వి ష్ణు కాంత్ అన్ని ఆపత్కాల స మయాలలో జిల్లా పోలీసులకు అండగా ఉంటూ, సంఘ విద్రో హశక్తుల సమాచారం చేపట్ట డం లో కీలక విధులను నిర్వ ర్తించారని తనని అభినందిం చారు. జిల్లా పోలీసు యంత్రాం గం కుటుంబ సభ్యులకు సహా య సహకారాలు అందిస్తుంద ని హామీ ఇచ్చారు. ప్రస్తుతం ఇంద్రవెల్లి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తూ బుధవారం పదవి విరమణ పొందడం జరి గిందని, కుటుంబ సభ్యుల స మక్షంలో పదవి విరమణ కార్య క్రమాన్ని నిర్వహించి సాగనంప డం జరిగిందని అన్నారు. పద వి విరమణ అనంతరం కుటుం బ సభ్యులతో ప్రతిరోజు వ్యాయామం నిర్వహిస్తూ ఆయు రారోగ్యాలతో ఉండాలని కోరు కున్నారు. ఈ కార్యక్రమంలో సిసి కొండ రాజు, ప్రజా ఫిర్యా దుల విభాగం అధికారిని జై స్వాల్ కవిత, వామన్, హోం గార్డ్ కార్యాలయ సిబ్బంది హె డ్ కానిస్టేబుల్ రమేష్, సిబ్బం ది సురేందర్ తదితరులు పా ల్గొన్నారు.

# మంత్రి అడ్లూరి లక్ష్మన్‌ని కలిసిన మాజీ ఎంపీ సోయం

- జీవో 49 రద్దు చేసి ఆదివాసీ హక్కులను కాపాడాలి
- బోథ్ నోయోజకవర్గం లో 106 నూతనంగా నిర్మించే చెక్ డ్యా మ్ లకు రూ 6 కోట్ల నిధులు మంజూరు చెయాలి
- మంత్రిని కోరిన మాజీ ఎంపీ సోయం బాపూరావు



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 16, (ప్రజా జ్యోతి)** కొమురం భీం ఆసిఫాబాద్ జి ల్లాలో టైగర్ కన్జర్వేషన్ పేరిట జారీ చేసిన జీవో 49 ఆదివాసి హక్కులను కాలరాసే విధంగా ఉందని, ఈ జీవోను వెంటనే రద్దుచేసే విధంగా చర్యలు తీ సుకోవాలని ఆదిలాబాద్ మా జీ ఎం పి సోయం బాపూరావు కోరారు. ఈ మేరకు బుధవారం హైదరాబాదులో మంత్రి అడ్లూ రి లక్ష్మణ్ ని కలిసి ఒక వినతి పత్రం సమర్పించారు. ఆసిఫా బాద్ ప్రాంతంలో నివసించే గిరి జన, గిరిజనేతరుల కు స్వేచ్ఛ కల్పించాలని మాజీ ఎంపీ సో యం బాపూ రావు మంత్రిని క లిసి వినతిపత్రాన్ని అందజేశా రు. అనంతరం ఆదివాసుల స మస్యల గురించి చర్చించారు. కొమురం భీం జిల్లాలోని ఆసి ఫాబాద్, కాగజ్ నగర్ డివిజన్ల ను ఏకపక్షంగా టైగర్ కన్జర్వేష న్ లో కలపడం వల్ల అడవు లు, అటవీ భూములను న మ్ముకొని బతికే గిరిజనుల హ క్కులకు భంగం వాటిల్లుతుంద ని అన్నారు. ఇప్పటికే ఈ జి ల్లాలో జీవో 49 రద్దు చేయాల ని ఆందోళనలు చేస్తున్నారని, దీనివల్ల 339 ప్రభావిత గ్రామా ల్లో ప్రజలు ఆందోళన చెందు తున్నారని అన్నారు.ఆదివాసి గిరిజనులకు న్యాయం చేసేలా, చెక్ డ్యామ్ ల కోసం నిధులు మంజూరు చేస్తామని హామీ ఇ చ్చినట్టు సోయంబాపూరావు తెలిపారు.గవర్నర్ ను కలిసిన వారిలో అక్కపెల్లి లక్ష్మణ్ తది తరులు ఉన్నారు.

# ఇప్పపువ్వు లడ్డు తయారీతో మహిళలకు ఆర్థిక చేకూర్పు





**ఆదిలాబాద్ బ్యూరో జూలై 16 (ప్రజాజ్యోతి ):** ఇప్ప పువ్వు లడ్డూ తయారీ తో మహిళలకు ఆర్థిక చేకూ ర్పు లభిస్తుంది. ఆదిలాబాద్ జి ల్లా నార్నూర్ మండలంలోని కైరాదత్వా గ్రామం మహిళా సంఘం సభ్యులు 12 మంది ఇప్పపువ్వు లడ్డు తయారు చే సి విక్రయించడం ద్వారా మం చి ఆదాయం పొందు తున్నా రు.గతంలో వీరికి సరియైన ఉ పాధి ఉండేది కాదు. కేవలం కొ న్ని రోజులు వ్యవసాయం పను లు చేసుకొనే వారు. ఎండ కా లం ఎలాంటి ఉపాధి, పనులు లేక చాలా ఆవస్థలుపడేవారు. గత ఫిబ్రవరి లో కలెక్టర్ చోరవ తో, ఐకేపీ ఏపీఎం మైస రమేష్ ప్రత్యేక శ్రద్ధతో వీరికి ఇప్పపు వ్వు ద్వారా చేసే ఆహార పదా ర్థాలను ఏలా తయారు చేయా లో శిక్షణ ఇప్పించారు. మండ ల సమాఖ్య ద్వారా 5 లక్షలు ఋణం ఇప్పించి యూనిట్ ప్రా రంభం చేశారు.ఇక్కడ తయా రు అయినా ఇప్ప పువ్వు లడ్డు లు బయట మార్కెట్ లోచాలా డిమాండ్ ఉంది. వీటిని హైద రాబాద్ లోని సెక్రటరి యేట్ లో గల ఇందిరా మహిళా శక్తి క్యాం టీన్ కు, ఆదిలాబాద్ లో గల మార్ట్ లు, సూపర్ మార్కెట్ ఆ కులు హోల్ సెల్ గా అమ్మడం జరుగుతుంది. 18 కె జి బివి స్కూల్స్ కు, 06 హాస్టల్ లకు నెలకు రెండు సార్లు సరఫరా చేయడం జరుగుతుందని తెలి పారు. తద్వారా వీరు నెలకు రూ 1.20 - 1.60 లక్షలు ఆదా యం పొందుతున్నారు. ఒక్కొ క్కరు 15- 20 వేల ఆదాయం పొందుతుతున్నారు.

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌ని కలిసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 16 (ప్రజాజ్యోతి ):** నూతనంగా మంత్రి వర్గ విస్తర ణలో మంత్రిగా ప్రమాణం చేసి న అడ్లూరి లక్ష్మణ్ ని బుధవా రం హైదరాబాద్ లో ఆయన క్యాంపు కార్యాలయంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మర్యా ద పూర్వకంగా కలిసి శుభాకాం క్షలు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు సమస్యల గురించి తెలిపారు. ఎమ్మెల్యేతో పాటు మాజీ ఎంపీపీలు తుల శ్రీనివాస్, ప్రీ తంరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ శిరీష్ రెడ్డి, మాజీ మార్కెట్ క మిటీ డైరెక్టర్ సాయి చైతన్య, యువ నాయకులు అభిలాష్, అజయ్ తదితరులు ఉన్నారు.

## జూనియర్ కళాశాలలలో మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు

**కలెక్టర్ అభిలాష అభినవ్.**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూలై 16 ( ప్రజాజ్యోతి):** జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌలిక వసతులను మెరుగు పర్చేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇంటర్ కళాశాలలలో మౌలిక వసతులు కల్పించేందుకు నిర్వహించిన సమీక్షా సమావేశం కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నాణ్యమైన విద్యా బోధనతో పాటు, మెరుగైన వసతులు కల్పించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జిల్లాల్లో మొత్తం 13 ప్రభుత్వ కళాశాలలు ఉన్నాయని, 2417 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ కళాశాలలో ప్రవేశాల సంఖ్యను పెంచేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. మెరుగైన విద్య బోధనతో పాటు అవసరం ఉన్న కళాశాలల్లో పైకప్పుల లీకేజీలు, మరమ్మత్తులు, అదనపు మరుగుదొడ్లు, ఫ్లోరింగ్, ఆర్. ఓ ప్లాంట్, తలుపులు, కిటికీలు తదితర అంశాలపై సంబంధిత అధికారులు నివేదిక అందజేయాలని సూచించారు. అవసరమైన చోట ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా పనులు చేపట్టాలని, దశలవారీగా అభివృద్ధి పనులు పూర్తిచేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి పరుశురాం, డిపి ఓ శ్రీనివాస్, ఇంజనీరింగ్ శాఖల అధికారులు, కళాశాలల ప్రిన్సిపల్స్, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## 18న తిమ్మాపూర్ మహాలక్ష్మి పండుగ

ఖానాపూర్ జూలై 16 (ప్రజా జ్యోతి ) అమ్మలగన్న అమ్మ గ్రామ పొలిమేర దేవత శ్రీశ్రీశ్రీ మహాలక్ష్మి అమ్మవారి పండుగ ఈనెల 18న విడిసి ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని అధ్యక్షులు బిసి రాజన్న ఒక ప్రకటనలో తెలిపారు తిమ్మాపూర్ పరిధిలోగల మహాలక్ష్మి అమ్మవారి ఆలయం శివాజీ నగర్ కాలనీలో అత్యంత వైభవంగా శుక్రవారం మధ్యాహ్నం ఒంటిగంటకు శాంతినగర్ నుంచి అమ్మవారి పట్టు వస్త్రాలుఒడి బియ్యం ఊరేగింపు మేల తాళాలు డబ్బు చప్పులు పోతరాజుల విన్యాసంతో పాటు శివసత్తుల పూనకాలతో జర్ప బడుతుందని అన్నారు ఈ కార్యక్రమాన్ని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ప్రకటనలో కోరారు

## ప్రధానమంత్రి జన్ మన్ ద్వారా

# గిరిజనుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

### కేంద్ర రోడ్డు రవాణా రహదారులు కార్పొరేట్ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి హర్ష మల్హోత్ర







**కొమరం భీం జిల్లా ప్రతినిధి, జూలై 16 (ప్రజాజ్యోతి ):** ప్రధానమంత్రి జన్ మన్ పథకం ద్వారా గిరిజనుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని కేంద్ర రోడ్డు రవాణా రహదారులు కార్పొరేట్ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి హర్ష మల్హోత్ర అన్నారు కొమరం భీమ్ జిల్లాలోని తిర్యాణి మండలం సుంగాపూర్ గ్రామంలోని శాటిలైట్ సెంటర్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన ప్రధానమంత్రి జన్ మన్ పథకం కార్యక్రమానికి కొమరం భీమ్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు దీపక్ తివారి ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవ లక్ష్మీ లతో కలిసి హాజరు కాగా గిరిజనులు సాంప్రదాయ గుస్సాడీ నృత్యం ద్వారా స్వాగతం పలికారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా సాటిలైట్ సెంటర్ పాఠశాల ఆవరణలో అటవీశాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు పి.వి.టి.జి.ల సాంప్రదాయ దేవతల పటాలకు శాటిలైట్ సెంటర్ పాఠశాల స్థల ప్రదాత టేకం భీమ్ పటేల్ విగ్రహాలకు పూజలు చేసి కార్యక్రమాలలో పాల్గొన్నారు. ప్రధానమంత్రి జన్ మన్ పథకంలో భాగంగా పి.వి.టి.జి.ల కొరకు ఏర్పాటుచేసిన ఆధార్ కేంద్రాన్ని పరిశీలించారు. ఆధార్ కార్డులు లేని వారిని గుర్తించి వెంటనే ఆధార్ కార్డులు జారీ చేయాలని తెలిపారు. ఆర్థిక అక్షరస్యత స్టాల్ పరిశీలించి ఆదివాసి గిరిజనులకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించాలని, కేంద్ర ప్రభుత్వం చేపట్టే ప్రధానమంత్రి జీవనజ్యోతి, అటల్ బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, ముద్ర రుణాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రధానమంత్రి విశ్వకర్మ బ్యాంకు లింకేజీలపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ప్రధానమంత్రి జన్ మన్ పథకం క్రింద పి.వి.టి.జి. గిరిజనులకు 11 రకాల వ్యాధుల పరీక్షలు నిర్వహించి వ్యాధి తీవ్రతను గుర్తించి అవసరమైన మందులు, శాస్త్ర చికిత్సలు అందించాలని, పి.వి.టి.జి. గ్రామాలలో మొబైల్ యూనిట్ ద్వారా వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. పి.వి.టి.జి. గ్రామాలలో బహులార్ధక ప్రయోజన కేంద్రాల నిర్మాణాలు చేపట్టి ఒకే దగ్గర గిరిజనులకు సేవలు అందే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, మత్స్య సంపద అభివృద్ధి దిశగా ప్రత్యేక చర్యలు చేపడుతు న్నామని తెలిపారు ప్రధానమంత్రి జన్ మన్ పథకం క్రింద 2 కోట్ల 50 లక్షల రూపాయలతో అదనపు తరగతి గదుల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు తిర్యాణి మండలం ఆస్పిరేషనల్ బ్లాక్ గా గుర్తించడం ద్వారా పి.వి.టి.జి. గ్రామాలలో రహదారులు, త్రాగునీరు, వైద్య సేవలు బహుళార్థక ప్రయోజన కేంద్రాల నిర్మాణాలు పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాల నిర్మాణాలు, మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రధానమంత్రి సంకల్పం గిరిజనుల అభివృద్ధి లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి దిశలో ముందుకు సాగుతుందని తెలిపారు. బేటి బచావో భేటీ పడావో క్రింద బాలికల విద్య, రక్షణకు చర్యలు తీసుకుంటున్నామని, పిల్లలను చదివించాలని తల్లిదండ్రులను కోరారు. సాంప్రదాయ పద్ధతి, గుస్సాడీ నృత్యం ద్వారా స్వాగతం పలికిన గుస్సాడీ బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

కొమరం భీమ్ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి జుగా ధర్తీ ఆబ యోజన శిబిరాలు నెల రోజుల పాటు 102 గిరిజన గ్రామాలలో సదస్సులు నిర్వహించడం ద్వారా ఆధార్ కార్డు లేని వారిని గుర్తించి ఆధార్ కార్డు కొరకు నమోదు చేసుకోవడం, జాబ్ కార్డులు లేని వారిని గుర్తించడం, జన్ ధన్ ఖాతాలు తెరవడం జనన ధ్రువీకరణ పత్రాలు, కుల ధ్రువీకరణ పత్రాలు మహిళా సంఘాలలో లేని వారిని గుర్తించి సంఘాలలో చేర్పించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని తెలిపారు అనంతరం కేంద్ర సహాయ మంత్రి చేతుల





మీదుగా ఆధార్ కార్డులు జాబ్ కార్డులు జనన ధ్రువీకరణ పత్రాలు జన్ ధన్ ఖాతా పుస్తకాలు లబ్ధిదారులకు పంపిణీ చేశారు కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి రమాదేవి జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, విద్యుత్ శాఖ ఎస్ ఈ శేషరావు పంచాయతీరాజ్ ఈ ఈ కృష్ణ జిల్లా అధికారులు మండల తహసిల్దార్ శ్రీనివాస్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి మల్లేష్ సంబంధిత శాఖల అధికారులు గిరిజనులు పాల్గొన్నారు.

## జిల్లా సమగ్ర అభివృద్ధికై పోరాడతాం

**రామడుగు లక్ష్మణ్, సిపిఐ జిల్లా కార్యదర్శి**




**చెన్నూరు, జూలై 16 (ప్రజాజ్యోతి ):** జిల్లా సమగ్ర అభివృద్ధికై ప్రజల పక్షాన నిలిచి నిరంతరం పోరాటం చేస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ పేర్కొన్నారు. బుధవారం రోజున సిపిఐ జిల్లా కమిటీ సభ్యుడు బడికెల మధునయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశానికి చెన్నూరు నియోజకవర్గ కార్యదర్శి మిట్టపల్లి పౌలుతో కలిసి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ, చెన్నూరు నుండి ఎమ్మెల్యేగా గెలిచి నేడు రాష్ట్ర మంత్రిగా భాద్యతలు నిర్వర్తిస్తున్న గడ్డం వివేక్ వెంకటస్వామి ఎన్నికల వేళ 40వేల ఉద్యోగాలు ఇస్తానని హామీ ఇచ్చి మర్చిపోయారని, ఇప్పటికైనా ఆయన జిల్లాలో భూగర్భ గనులను అభివృద్ధి చేసి నిరుద్యోగులకు ఉపాధి కల్పించి హామీ నెరవేర్చుకోవాలని ఆయన సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆనాడు ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు నిర్మిస్తామని ప్రజలకు హామీ ఇచ్చిందని గుర్తు చేస్తూ ప్రాజెక్టు నిర్మాణాన్ని త్వరగతిన పూర్తి చేసి జిల్లాలోని పంట పొలాలకు నీరందించాలని రామడుగు లక్ష్మణ్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ చెన్నూరు మండల కార్యదర్శి నెన్నెల సమ్మయ్య, సుంకరి చందు, సూత్రం నారాయణ, శంకర్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గెలుపుతో

# మొక్కు తీర్చుకున్న గ్రామస్థులు

- పాయల్ శంకర్ పై అభిమానం చాటుకుని
- తలనీలాలు సమర్పించిన జైనథ్ మండలం అడా గ్రామస్తు లు



**ఆదిలాబాద్ బ్యూరో జూలై 16 (ప్రజాజ్యోతి ):** ఒకటి కాదు.. రెండు కాదు... మూడు సార్లు సైతం ఓటమి చవిచూసినా పట్టు వీడని విక్ర మార్కుడిలా నాలుగో సారి పోటీ చేసి ఎమ్మెల్యేగా గె లు పొందిన తమ అభిమాన నేత పాయల్ శంకర్ పై తన స్వగ్రా మమైన జైనథ్ మండలం అడా గ్రామానికి చెందిన గ్రామస్తులు అభిమానాన్ని చాటుకున్నారు. తమ గ్రామానికి చెందిన పాయ ల్ శంకర్ గ్రామ సర్పంచ్ గా త న రాజకీయ ప్రస్థానాన్ని ప్రారం భించారు. తన అభిమాన నా యకుడు ఎమ్మెల్యే గా గెలు పొందుతే శ్రీ వెంకటేశ్వర స్వామి 150 మంది దర్శించుకుని సామూహికంగా తలనీలాలను సమర్పిస్తామని గ్రామస్థులు ఎ న్నికల సమయంలో మొక్కు కున్నారు. దీంతో ఎమ్మెల్యేగా గె లుపొందిన పాయల్ శంకర్ పై ఉన్న అభిమానంతో గ్రామస్తు లు తిరుపతికి వెళ్లి శ్రీ వేంకటే శ్వర స్వామిని దర్శించుకొని, తమ తలనీలాలను సమర్పిం చుకుని మొక్కులు తీర్చుకు న్నారు. గ్రామ ప్రజలు తమ ఆ నందాన్ని ఆధ్యాత్మికంగా వ్యక్త పరిచారు. గ్రామస్థులు మొక్కు చెల్లించుకుని బుధవారం హైద రాబాద్ లోని ఎమ్మెల్యే క్వార్ట ర్స్ లో ఎమ్మెల్యే పాయల్ శంక ర్ ను కలిశారు. దీంతో గ్రామస్తు లతో కలిసి ఎమ్మెల్యే తన ఆ నందాన్ని పంచుకున్నారు. అ నంతరం అందరితో కలిసి భోజ నం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మా ట్లాడుతూ తన రాజకీయ విజ యంలో అడా గ్రామ ప్రజల పా త్ర ఎంతో కీలకమని పేర్కొన్నా రు. సర్పంచ్ గా తన రాజకీయ ప్రస్తానాన్ని ప్రారంభించగా గ్రా మస్తులు, నియోజకవర్గ ప్రజల అండదండతో ఎమ్మెల్యే స్థాయి కి ఎదగానని తెలిపారు. రాజకీ యాల్లోనే కాకుండా ఏ ఇతర సమస్యలలోనైనా తమ గ్రామ స్తులు తనకు ఎల్లవేళలా అండగా నిలిచారని, ఇది తనకు ఎంతో ధైర్యాన్ని ఇచ్చిందన్నా రు. తన జీవితకాలం గ్రామస్తు లకు, అదిలాబాద్ ప్రజలకు రు ణపడి ఉంటానని పేర్కొన్నారు.